కర్నూలు | నంద్యాల వార్త

17 అక్టోబరు, 2023 | మంగళవారం | పేజీలు 4

మయూరవాహనంపై ఆదిదంపతుల విహారం

బ్రహ్మచారిణి అలంకారంలో అమ్మవారు

2లో

శ్రీశైలక్షేత్రంలో వైభవంగా జరుగుతున్న దసర మహోత్సవాల రెండవ రోజైన సోమవారంనాడు ఉదయం అమ్మవారికి ప్రాతకాల పూజలు,విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు,జపానుష్టానాలు,పారాయణలు,సూర్య నమస్కారములు,చండీహోమం,పంచాక్షరి,బ్రామరి,బాలా జపానుష్టానములు,చండీపారాయణ,చతుర్వేద పారాయణలు,కుమారి పూజలు జరిపించబడ్డాయి.అదే విధంగా రుద్రహోమం,రుద్రయాగాంగ జపములు,రుద్రపారాయణలు జరిపించబడ్డాయి.అదే విధంగా ఈ సాయంకాలం జపములు,పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన,చండీహోమం జరిపించబడ్డాయి.ఈక్రమంలోనే రాత్రి 9.00గంటల నుండి కాళరాత్రిపూజ,అమ్మవారి ఆస్థానసేవ,సువాసినీపూజలు జరిగాయి.

శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్16,ప్రభాతవార్త : కుమారి పూజ:-దసరా మహోత్సవాలలో బాగంగా ప్రతిరోజు కుమారి పూజలు నిర్వహించడం జరుగుతుంది.ఈ కుమారి పూజలో రెండు సంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు,పండ్లు,నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరిగింది. కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం. బ్రహ్మచారిణి అలంకారంలో అమ్మవారు:-ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా సాయంత్రం శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని బ్రహ్మచారిణి స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది.నవదుర్గలలో ద్వితీయ రూపమైన ఈ దేవిని పూజించడం వల్ల విశేష ఫలితాలు కలగడంతో పాటు సర్వత్రా విజయాల లబిస్తాయి. బ్రహ్మచారిణి ఉపాసన వలన త్యాగ,వైరాగ్య భావాలు కలుగుతాయని

స్పందన ఫిర్యాదులకు
సత్వర పరిష్కారం అందించండి

- అధికారులను అదేశించిన జిల్లా కలెక్టరు

2లో

నంద్యాల, అక్టోబరు 16, ప్రతినిధి ,ప్రభాతవార్త: జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపుల్లో నిరుపేద రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ జిల్లా అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో హాల్‌లో వైయస్ఆర్ సెంటినరీహాల్‌లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో కలెక్టరుతో పాటు జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి తదితర జిల్లా అధికారులను ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు.జగనన్నకు చెబుదాం స్పందన ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరాలకు హాజరయిన పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మెడికల్ అధికారులను ప్రత్యేక శ్రద్ద తీసుకునేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను అదేశించారు. ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు రాకుడా మానిటరింగ్ మెకానిజం పక్కాగా ఉండాలని కలెక్టరు సూచించారు. మెడికల్ అధికారులకు, స్పెషల్ అధికారులకు కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులకు ఐఎంఏ డాక్టర్ల సేవలు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవానల్నారు. ప్రజావిజ్ఞప్తులను క్షేతస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి పరిష్కరించాలన్నారు. ఆర్జీదారులను సంతృప్తిచెందేస్థాయిలో పరిష్కరించకపోతే మళ్లి రీఓపెన్ అయ్యే అవకాశం ఉందన్నారు. జగనన్నకు చెబుదాం అడిట్‌లో ప్రజలు అసంతప్తిచెందిన కేసులు రీ ఓపెన్ ధరఖాస్తులపై ప్రత్యేక దృష్టిసారించి పరిశీలించాలని కలెక్టరు తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు మిడుతూరు మండలం సుంకేసుల గ్రామానికి చెందిన గోపాలం సంజమ్మ తన భర్త వెంకటన్న పేరు మీద ప్రభుత్వం సర్వేనం.132-2లో 5 ఎకరాల భూమిని ఇచ్చారని వెంకటన్న చనిపోయాక నా పెద్ద కుమారుడు నాకు తెలియకుండా అతని పేరుమీద అన్‌లైన్ మరియు పట్టాదారు పాస్‌పుస్తకం చేయించుకున్నారని నా భర్త పొలం నాపేరు మీద మార్చి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని కలెక్టరు దరఖాస్తు సమర్పించారు.

'జనం'తో మమేకమైన 'మంత్రి బుగ్గన'

- **: ముఖాముచతో ముచ్చటించిన మంత్రి**
- **: 8వార్డుల ప్రజలతో సుదీర్ఘంగా 'మీట్'**
- **: జనంగోడును స్వయంగా విన్న మంత్రి**
- **: అక్కడికక్కటే మంత్రి పరిష్కారమార్గం**
- **: కోటి 40లక్షల హెల్త్ సెంటర్ల ప్రారంభం**

4లో

డోన్, అక్టోబరు 16, ప్రభాతవార్త : క్షణం తీరిక లేకుండా నిరంతరం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలను చక్కదిద్దు కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో రోజంతా తన దినచర్యను కేటాయించే రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజారెడ్డి వార్డు ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు తనదైన రీతిలో మంత్రితో ముఖాముచ కార్యక్రమాన్ని ఏర్పాటచేసి గంటలతరబడి జనం సమస్యలను విని పరిష్కరించే మార్గానికి ఆయన వినూత్నంగా శ్రీకారం చుట్టారు. పట్టణంలోని పాతపేట మరియు రైల్వే స్టేషన్ రోడ్‌లోని లోకల్‌ఫండ్ సత్రంలో సుమారు కోటి 40లక్షల రూపాయలతో నిర్మించిన రెండు అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రారంభించే కార్యక్రమాన్ని మంత్రి బుగ్గన రాజారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, అధికారులు సోమవారం పెద్దఎత్తున చేపట్టారు. పాతపేటలో పార్టీ వైకాపా బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్, కన్వీనర్ టిఇ దినేష్‌గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షులు కురుకుందు హరిప్రకాష్, ఆర్ఎస్ రోడ్‌లో మున్సిపల్ కౌన్సిలర్లు మల్లికార్జున రెడ్డి, ఇంతియాజ్, సాదిక్‌అహ్మద్, పార్టీ నాయకులు మల్యాల శ్రీనివాసరెడ్డి, క్రిష్ణారెడ్డిల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రారంభోత్సవాల కార్యక్రమానికి మంత్రి బుగ్గన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్లను ప్రారంభించిన అరంతరం ఆయా వార్డు ప్రజలతో మమేకమై చర్చించేందుకు ఎపి మీట్ కార్పోరేషన్ స్టేట్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డిలు సుంయుక్తంగా వినూత్నంగా

మంత్రితో ముఖాముచ కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టారు. ఈ సందర్భంగా పాతపేటకు చెందిన 4వార్డులు, కొత్తపేటకు చెందిన 4వార్డు ప్రజలతో మంత్రి సుదీర్ఘంగా సమయాన్ని కేటాయించారు. ఉదయం 10గంటలనుంచి మద్యాహ్నం 2గంటల వరకు నేరుగా జనం సమస్యలను మంత్రి బుగ్గన ఎంతో ఓపికతో వింటూ సంబందిత అధికారులను అక్కడికక్కడే సమస్యను పరిష్కరించేలా మార్గన్ని చూపడం విశేషం. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ప్రతి ఒక్కరు బుగ్గనలాంటి అభివృద్ది కాంక్షించే వ్యక్తిని తాము గత 50ఏళ్ళలో ఎన్నడూ చూడలేదని కొనియాడారు. పెండేకల్‌కు చెందిన నివాసి గత 30ఏళ్ళక్రితం డోన్‌లో నివాసాన్ని ఏర్పాటుచేసుకున్నట్లుగా చెప్తూ తనకు 70ఏళ్ళ వయస్సు వుంటుందని డోన్ పట్టణం ఇంతలా అభివృద్ది చెందుతుంది అంటే నమ్మలేక పోతున్నామన్నారు.

ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా చట్టపరిధిలో పరిష్కారం

-పోలీస్ స్పందనకు 106 ఫిర్యాదులు ఎస్పీ స్వీకరణ

నంద్యాల క్రైం,అక్టోబరు 16, ప్రభాతవార్త: ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా చట్టపరిధిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ స్పందన ఎస్పీ అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్పీ కార్యాలయానికి రాలేని ప్రజలు మీ మీ పరిధి పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ తెలిపారు. పోలీస్ స్పందనకు ఫిర్యాదులు పునరావృతం కాకుండా పరిష్కరించాలని సూచించారు. ప్రజాసమస్యలకు సానుకూలంగా స్పందించి ప్రతి ఒక్కరి కేసు విషయాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సబ్ డివిజన్‌కు సంబంధించివి అయా ఇన్‌స్పెక్టర్లతో ముఖా ముఖీగా మాట్లాడారు. ఫిరా ర్యదుదారుల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని అదేశించారు. సబ్‌డివిజన్లవి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకున్నారు. త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని అదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో కూడ స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించరాదని పోలీస్ అధికారులను అదేశించారు. స్పందనకు వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ చేసి నిర్దేశించిన గడువులోగ ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కరించాలని అదేశించారు. సుదూర ప్రాంతాల నుండి ప్రయాసపడి ఎస్పీ కార్యాలయానికి రాలేని వృద్దులు, మహిళలు, అయా పరిధి పోలీస్‌స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చని లేదా 9154987020 వాట్సాప్ ఫిర్యాదు చేయవచ్చని వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. స్పందనలో కుటుంబ కలహాలు, అస్తిపరమైన నేరాలు, అస్తితగాదాలు, సివిల్ తగాదాలు ఇతరత్రా కారణాలతో ఫిర్యాదులు వచ్చాయి. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడు, ఎస్బీ డిఎస్పీ జెవి సంతోష్, తాలూక అర్బన్ పిఎస్ సిఐ దస్తగిరి బాబు సిఐ సూర్యమౌలి తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయ బద్ధంగా బన్నిఉత్సవాలు జరుపుకోండి

:- జిల్లా కలెక్టర్ సృజన,ఎస్పి కృష్ణకాంత్

హొళగుంద,అక్టోబరు 16,ప్రభాతవార్త : ఈ నెల 19వ తేదీ నుండి జరిగే బన్ని ఉత్సవాలను సాంప్రదాయ బద్దంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సృజన,ఎస్పి కృష్ణకాంత్‌లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని దేవరగట్టులో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్ని ఉత్సవాల కోసం జిల్లా,డివిజన్,నియోజకవర్గ,మండల స్థాయి అధికారులు,ఆలయ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సృజన,ఎస్పి కృష్ణకాంత్‌లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బన్ని ఉత్సవాల ఏర్పాట్ల గురించి ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు తిలకించేందుకు ఆంధ్రా,కర్ణాటక,తెలంగాణ,తమిళనాడు నుండి లక్ష నుండి 1లక్ష50వేల మంది భక్తులు వస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు,వైద్య సదుపాయం ఉండేలా చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులను సూచించారు. ముఖ్యంగా విజయదశమి రోజున అర్థరాత్రి జరిగే జైత్రయాత్ర సందర్భంగా నిరంతర విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ఒకవేళ విద్యుత్‌కు అంతరాయం కలిగితే జనరేటర్లు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆంధ్రా,కర్ణాటక సరిహద్దులో అక్రమ మద్యం,నాటుసారా పూర్తిగా అరికట్టాలని సెబ్ సిఐను ఆదేశించారు. బన్ని ఉత్సవాల్లో ఇనుప రింగు కర్రలకు స్వస్తి పలికి ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలన్నారు. బన్ని ఉత్సవాలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ 100సిసి కెమెరాలు,డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బన్ని ఉత్సవాల్లో పాల్గొనే భక్తులు తమ కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని పండుగ ప్రశాంతంగా జరిగేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు అధికారులకు సహాయ,సహకారాలు అందించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖల పట్ల ప్రత్యేక దృష్టి సారించి బన్ని ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే దేవరగట్టులో హింస లేని ఉత్సవాలు జరుపుకోవడానికి ప్రజలు,భక్తులు ముందుకు రావాలన్నారు. సాంప్రదాయ ముసుగులో అహింసకు తావివ్వొద్దని వారు తెలిపారు. అనంతరం మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గుహల్లో వెలసిన మాలమల్లేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అదేవిధంగా ఆలయ పూజారి మాట్లాడుతూ పురాతన కాలం నుండి జంతువుల నుండి రక్షణ కోసం భక్తులు రింగుకర్రలు ఉపయోగించేవారని ప్రస్తుతం అలాంటి ఇబ్బంది లేకుండ విద్యుత్ దీపాలు ఉంటాయని తెలిపారు. బన్ని ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు పాత కక్షలు దృష్టిలో ఉంచుకుని ఒకరినొకరు గాయపరచుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సృజన,ఎస్పి కృష్ణకాంత్‌లు తెలిపారు. దేవరగట్టుకు వచ్చే భక్తులందరు అధికారులు,పోలీసులకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్,పత్తికొండ ఆర్డీఓ దేవదాసు,డిఎస్పీ శ్రీనివాసరెడ్డి,ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు,హొళగుంద ఎస్ఐ శ్రీనివాసులు,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ రామాంజనేయులు, హొళగుంద తహశీల్దార్ హుసేన్‌సాబ్, ఎంపిడిఓ సుహాసిని,వైద్యాధికారి డాక్టర్ న్యూటన్,ఆర్ఐ దినోజ్‌కుమార్, ఆలూరు అగ్నిమాపక సిబ్బంది,పంచాయతీరాజ్,ఆర్‌అండ్‌బి,అటవీ శాఖ,ఎక్సైజ్,విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

నీటి టబ్‌లో పడి చిన్నారి మృతి

పట్టణంలోని రాజీవ్‌గాంధీ నగర్‌లో నివాసముంటున్న బూసప్ప ఒక్కగానొక్క కుమారుడు (11 నెలల చిన్నారి) హర్షవర్ధన్ చిన్న నీటి టబ్‌లో పడి సోమవారం మృతిచెందాడు.

ఆదోనిటౌన్, అక్టోబర్16, ప్రభావార్త ; పట్టణంలోని రాజీవ్‌గాంధీ నగర్‌లో నివాసముంటున్న బూసప్ప ఒక్కగానొక్క కుమారుడు (11 నెలల చిన్నారి) హర్షవర్ధన్ చిన్న నీటి టబ్‌లో పడి సోమవారం మృతిచెందాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. చేసేది ఏమీ లేక బాలుడిని తీసుకొని ఇంటికి వెళ్లారు. మధ్యాహ్నం ఆడుకుంటూ బాలుడు ఇంట్లో ఉన్న చిన్న నీటి టబ్‌లో పడిపోవడాన్ని కుటుంబ సభ్యులు ఆలస్యంగా చూసుకోవడంతో ఈ ప్రమాదం జరిగిందని బంధువులు, కాలనీవాసులు తెలిపారు. అయితే ఒక్కగానొక్క కుమారుడు అకస్మాత్తుగా, ప్రమాదవశాత్తు మరణించడంతో ఆ కుటుంబం విషాదంలో మునిగిపోయింది.

ఎన్నికల సామాగ్రి మొదటి దశ పరిశీలన

పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన,

కర్నూలు, అక్టోబరు 16, ప్రభాతవార్త : భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీలను జిల్లాలో ప్రారంభించినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ జి. సృజన తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని ఈ.వి.యమ్ గోడౌన్ లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీలను జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ జి. సృజన పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ జి. సృజన, మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ స్టేషన్లకు సంబంధించి అవసరమైన ఈవిఎంలను నవంబర్ 10 తేదీ వరకు రాజకీయ పార్టీల సమక్షంలో పూర్తిస్థాయిలో పరిశీలించనున్నట్లు వెల్లడించారు.

2లో

ఆర్యవైశ్యుల అభివృద్ది టిడిపితోనే సాధ్యం

- **: ప్రభం జనంతో.. టిడిపి పార్టీలో భారీ చేరికలు.. మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా**
- **: వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరిన 100 కుటుంబాలు**
- **: నియోజకవర్గంలో దమ్మున్న రాజకీయాలు చేయడం బుడ్డా కుటుంబానికే సాధ్యం**

2లో

ఆత్మకూరు అక్టోబర్16,ప్రభాతవార్త: త్వరలోనే నియోజకవర్గంలో ప్రభంజనంతో టిడిపి పార్టీలో భారీ చేరికలు కొనసాగించే విదంగా ప్రణాళిక సిద్దం చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలో వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ కొప్పరపు రవిప్రసాద్‌ను పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ముందుగా కర్నూలు - గుంటూరు జాతియ రహదారిపై రవి మొబైల్ షాఫ్‌లో మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని మర్యాద పూర్వకంగా ఆహ్వానం పలికారు. అక్కడి నుంచి డ్రమ్స్, బాణ సంచారంతో ర్యాలీగా తరలి వెళ్లి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అరి ్పంచారు. మాజీ ఎంఎల్‌ఏ బుడ్డాను భారీ గజమాలతో కొప్పరపు రవి ప్రసాద్ ఘనంగా సత్కరించారు. జగద్గురు మఠంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంఎల్‌ఏ మాట్లాడుతూ వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపే విదంగా అధిక సంఖ్యలో ప్రజలు తరలి వస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు పెద్దపీఠ వేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందని వివరించారు. అక్రమ అరెస్టులతో జైలులో ఉన్న మా పార్టీ ఆదినేత పై తప్పుడు కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేసినంత మాత్రన తెలుగుదేశం క్యాడర్‌ను కాపాడుకునే విదంగా మా సైన్యం ఉందని వివరించారు. ముఖ్యంగా స్థానిక ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డి నియోజకవర్గంలో అభివృద్ది పేరుతో ప్రజలను తప్పుదొవ పట్టిస్తున్నారని విమర్శించారు. గత టిడిపి ప్రభుత్వ హాయంలో నియోజకవర్గంలో శాశ్వతంగా నిలిచిపోయో అభివృద్ది పనులు చేశానని అధికారుల దగ్గర లెక్కలు ఉంటాయని నియోజకవర్గంలో ఎన్నికల ముందు నేను చేసిన అభివృద్ధిపై మ్యానిపెస్టోలో వివరంగా వివరించి ప్రజల ముంగిట దమ్మున రాజకీయాలు కొనసాగించడం బుడ్డా కుటుంబానికే సాధ్యమవుతుందని తెలిపారు.

రైతుల పక్షపాతి అని చెప్పుకుంటూ ముంచేసిన వైసీపీ ప్రభుత్వం

2లో

బనగానపల్లెరూరల్,అక్టోబర్16,ప్రభాతవార్త: ఈ వైసీపీ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని చెప్పుకుంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతన్నలను నిట్టనిలువుగా ముంచేశారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు.సోమవారం పట్టణంలోని సా ్థనిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులపక్షపాతి అని చెప్పుకుంటూనే రైతులను నిట్టనిలువుగా ముంచేశారని అదే విధంగా రైతులను గాలికి వదిలేశారన్నారు.రైతులు ఈ ప్రభుత్వాన్ని నమ్ముకుని ఆరుతడుల పంటలను వేశారని ఎస్సార్బీసీ ద్వారా విడతల వారిగా నీరు అందించడం వల్ల వారు వేసిన మొక్కజొన్న,జొన్న,మిరప పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లేఅవకాశం ఉందని ఆయన అన్నారు.అదే విధంగా గత టీడీపీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతన్నలను దృష్టిలో ఉంచుకుని మెరుగైన విద్యుత్ 9గంటలు ఇచ్చేవారని అయితే ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 9గంటల నుంచి 6గంటలు ఇప్పుడు 5గంటలే ఇస్తున్నారన్నారు.అదే విధంగా ఆరుతడుల పంటల్లో భాగంగా ప్రభుత్వం రైతులకు నీరు ఇస్తామని చెప్పి నేడు విడతలవారిగా నీరు అందించడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాగే మే,జూన్ మాసాల్లో ఎవరికి నీరు అవసరంలేకపోయినా నీరు వదిలి కడపకు తీసుకు వెళ్లడం జరిగిందన్నారు.ఇప్పుడు మాత్రం గోరుకల్లులో నీరు ఉన్నాయని చెబుతున్న వైసీపీ నాయకులు వదలడంలేదు కాని ఎందుకు వదలడంలేదో సమాధానం చెప్పడంలేదన్నారు.అదే విధంగా గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేసిన జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని చెప్పుకుని రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని వారు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని

కలెక్టరేట్లో గందరగోళం

- **: ధర్నాలతో పెరుగుతున్న సమస్యలు**
- **: స్పందన అర్జీదారులకు అయోమయం**
- **: ధర్నాలో గేట్ల దూకి లోపలికి వచ్చిన నిరసనకారులు**
- **: స్పందన కార్యక్రమం విడిచిపెట్టి వారితో మాట్లాడిన జాయింట్ కలెక్టర్**
- **: పోలీస్ వైఫల్యమే కారణమా..?**

2లో

కర్నూలు, అక్టోబర్ 16, ప్రభాతవార్త : కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం గందరగోళంగా మారుతోంది. ముఖ్యంగా సోమవారం రోజులలో ధర్నాలు అధికంగా ఉంటున్నాయి. అదే రోజు స్పందన కార్యక్రమం ఉండటంతో అధికారులు, అర్జీదారులు పెద్ద సంఖ్యలో కార్యాలయానికి వస్తుంటారు. ప్రధాన గేట్లు మూసివేయడంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారు. తాజాగా సోమవారం నాటి ధర్నాలో ఆందోళనకారులను కట్టడి చేయడంలో పోలీసులు విఫలమయ్యారు. దీంతో ఆందోళనకారులు కలెక్టర్ కార్యాలయం గేట్లు ఎక్కి లోపలికి దూకారు. కార్యాలయంలోనికి చొచ్చుకుని వెళ్లారు. కొద్దిసేపు సాధారణ ప్రజలు ఏం జరుగుతుందో తెలియని అయోమయంలో పడిపోయారు. అదే సమయానికి స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ వచ్చి నిరసనకారులతో మాట్లాడి వారి వినతిపత్రం స్వీకరించారు. అంతటితో పరిస్థితి శాంతించింది. అయితే ధర్నా నిర్వహించేందుకు రెండు గంటల సమయం... తర్వాత ఒక అరగంట గేట్లు దూకి లోపలికి రావడం తదితర కార్యక్రమాలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు కలెక్టరేట్ కార్యాలయం గందరగోళంగా మారింది. ఈ పరిస్థితి ఎప్పుడో ఒకసారి కాదు ప్రతి సోమవారం ఉంటుంది. ధర్నాలు ఆందోళనలు ఉంటాయి. పోలీసు అనుమతి ఉన్న లేకపోయినా ఎవరికి వారు కలెక్టరేట్ గేట్ల ముందు ధర్నాకు దిగడం.. కలెక్టరేట్లోకి దూసుకుపోయేందుకు ప్రయత్నించడం... వారిని చూసి పోలీసులు గేట్లు వేసేయడం తద్వారా సా ధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తడం సర్వసాధారణమైనవిషయంగా..

కరువు జిల్లాగా ప్రకటించాలి

కర్నూలు, అక్టోబరు 16, ప్రభాతవార్త : కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ భవన్ నుండి వందలాదిమంది సిపిఐ శ్రేణులు,రైతులతో ఎండిన పంట మొక్కలతో భారీ ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం చేరుకున్నారు. ఈ ర్యాలీలో వినూత్న రీతిలో ఎద్దుల బండి పై రైతు ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ప్రదర్శించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన మహా ధర్నాకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య అధ్యక్షత వహించారు, ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సబ్యులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వేసిన పత్తి, వేరుశెనగ, కంది, ఆముదం, ఉల్లి, మిర్చి, ఉద్యానవన పంటల విత్తనం వేసిన కాలం నుండే తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల మొత్తం ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, రైతులు ఖరీఫ్ సీజన్లో పంట పెట్టుబడి కోసం బ్యాంకుల్లో,కొంతమంది ప్రవేట్ వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అప్పుచేసి పంట వేయడం జరిగిందని, అయితే ఇప్పుడు పంట పూర్తి స్థాయిలో చెల్లి గవ్వ చేతికి రాకపోవడంతో జిల్లావ్యాప్తంగా రైతులు నిరాశలో అప్పులు ఎలా తీర్చాలని తీవ్ర ఆందొళనలో ఉన్నారని, జిల్లాలో రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్న జిల్లా కలెక్టర్ గాని, స్థానిక ఎమ్మెల్యేలు గానీ, జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ మహా ధర్నా రైతు సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా జరుగుతుందని, ఇప్పటికైనా జిల్లాలోని ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ స్పందించి కరువు జిల్లాగా ప్రకటించి ఖరీఫ్ సీజన్లో రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు మొత్తం మాఫీ చేయాలని, అదేవిధంగా వేసిన పంటలు మొత్తం ఎండిపోవడంతో పత్తి వేరుశనగ ఆముదం కంది పంటలకు ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిహారం, ఉల్లి,మిర్చి ఉద్యానవన పంటలకి ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తీవ్ర ఎండలో రైతు సమస్యల పైన ఆందొళన చేస్తుంటే, జిల్లా కలెక్టర్ వారి సమస్య వినేందుకు బయటకు రాకపోవడంతో సిపిఐ నాయకులు కలెక్టర్కు విన్నవించేందుకు గేట్లు తీసుకొని లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని వారించారు, డిఆర్.ఓ బయటకు రావడంతో ఉద్రుత వాతావరణం సద్దుమణిగింది. అనంతరం డిఆర్ఓకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఏ.పీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. జగన్నాథం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు ఎస్.ఎన్.రసూల్, ఎస్. మునెప్ప,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సబ్యులు, అజయ్ బాబు, నబి రసూల్, రామకృష్ణారెడ్డి , రాజా సాహెబ్ , పంపన్న గౌడ్, రంగన్న, విరుపాక్షి, చంద్రశేఖర్,భాస్కర్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ , ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న, షాబీర్ భాష, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు,, నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, బొంతిరాల్ల గ్రామ సర్పంచ్ రవి మోహన్, జిల్లా సమితి సబ్యులు సుదర్శన, రాజు, అమీనాభి, నరసరావు, సుల్తాన్ రామాంజనేయులు మారెప్ప నాగప్ప చిన్నన్న,,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శరత్, రంగస్వామి, విజయేంద్ర, దస్తగిరి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు బిసన్న, గిరి మల్లప్ప పెద్దయ్య, రాజు, రమేష, వందల సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం అందించండి

(మొదటి పేజీ తరువాయి) బండిఆత క్మూరు మండలం బి కోడూరు గ్రామ వాస్తవ్యుడు శీలయ్య తనకు రైతు భరోసా పథకం కింద డబ్బులు పడడం లేదని నాయొక్క వివరాలు పరిశీలించి నాపై దయవుంచి రైతు భరోసా పథకం డబ్బులు వచ్చేలా న్యాయం చేయాలన్నారు. నంద్యాల పట్టణంలోని వైయస్ఆర్ నగర్ టైలర్స్ కాలనీలో రోడ్డు గుంతలమయంగా మారిందని మేము ఇక్కడ దాదాపు 15 సంవత్ స్రాలుగా కాపురం ఉంటున్నామని మా ఇబ్బందులను గమనించి రోడ్డు మర్మత్తులు చేయించగలరని కోరుతూ జిల్ల కలెక్టరుకు ధరఖాస్తు సమర్పించారు.

మయూరవాహనంపై ఆదిదంపతుల విహారం

(మొదటి పేజీ తరువాయి) దేవి భాగవతంలో చెప్పబడింది.అందుకే ఈ స్వరూపాన్ని సిద్ధులు,యతులు ఎక్కువగా ఉపాసిస్తారు.ఈ దేవిని పూజించడం వలన మానసిక ఒత్తిళ్లు తోలగిపోతాయి.ద్విభుజరాలైన ఈదేవి కుడిచేతిలో జపమాల,ఎడమ చేతిలో కమండలాన్ని ధరించి ఉంటుంది.

మయూర వాహనంపై ఆదిదంపతులు విహరం:-ఈ ఉత్సవాలల్లో భాగంగా శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా సోమవారంనాడు మయూర వాహనసేవ జరిపించబడింది.ఈ వాహనసేవలలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి మయూర వాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయబడ్డాయి.అనంతరం మయూరవాహనాధీశులైన స్వామివారిని,అలంకీకృత బ్రహ్మచారిణీ అమ్మవారి ఉత్సవరులను ఆలయం వెలుపలకు తరలించి మేళతాళాలు,మంగళవాయిధ్యాలు,భజంత్రిలు,వివిధ జానపద కళారూపాలు ప్రదర్శన నడుమ క్షేత్ర ప్రధానవీదుల్లో ఊరేగించారు.ఆలయ గంగాధర మండపం నుంచి ప్రారంభమైన గ్రామోత్సవంలో దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు దంపతులు,ట్రస్టుబోర్డు సభ్యులు,అర్చకస్వాములు,అదికారులు,భక్తులు శ్రీస్వామిఅమ్మవార్లను తిలకించి పునితులైయా ్యరు.

ఎన్నికల సామాగ్రి మొదటి దశ పరిశీలన

(మొదటి పేజీ తరువాయి) ప్రతీ యంత్రంలోనూ ఓట్లు వేసి ఏదైనా సాంకేతిక లోపం ఉన్న వాటిని పక్కన పెట్టి, మిగిలిన వాటిని ఆమోదించే ప్రక్రియ అని వివరించారు. బెంగళూరు నుంచి వచ్చిన బెల్ ఇంజనీర్ల నిర్వహణలో వెబ్ క్యాస్టింగ్, పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య పక్రియ జరుగుతుందన్నారు. ప్రతీరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ జరిగే కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీలు ప్రతినిధులు హాజరై ఈవిఎంల సాంకేతికతపై అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. కేంద్రంలోకి సెల్ఫోన్లు అనుమతించబోమని, గుర్తింపు కార్డులు ఉన్న సిబ్బంది మాత్రమే పనిచేస్తారని, సీసీ కెమెరాల్లో నిరంతం పర్యవేక్షణ ఉంటుదని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవీఎంల నోడల్ అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి) నమ్మి పార్టీలో పనిచేసే వారికే వైసిపిలో అక్రమ కేసులు బెదరింపులు దౌర్జన్యాలు రెండు వర్గాల మద య ఘర్షణలు చేపట్టే విదంగా చిచ్చుపేట్టే రాజకీయాలు కొనసాగవని ఘాట్గా విమర్శించారు. నియోజకవర్గంలో తమ్ముడు ఒక రాజకీయం చేస్తే అన్న మరోక రాజకీయం చేస్తున్నారని ద్వజమెత్తారు. 2024 ఎన్నికల్లో వైసిపి టికెట్ శిల్పా భూవనేశ్వరరెడ్డికి ఇస్తున్నారన్నట్లు విమర్శించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే రాజకీయాలు కొనసాగిస్తే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారి అంతు చూడక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బనూ ్నరు రామలింగారెడ్డి, యువ నాయకులు యుగంధర్రెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణు, మండల అధ్యక్షులు శివప్రసాద్రెడ్డి, సీనియర్ మాజీ సర్పంచ్ కాంచర్ల గోవిందరెడ్డి, గిరిరాజు, పట్టణ ప్రధానకార ్యదర్శి అబ్దుల్లాపురం బాష, జనసేన పార్టీ యువ నాయకులు అరుణ్కుమార్, టిడిపి నాయకులు రాజేంద్రనాద్రెడ్డి, వెంకటరావు, మాజీ సర్పంచ్ గంగాధర్రెడ్డి, ఇందిరేశ్వరం మైనార్టీ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో గందరగోళం

(మొదటి పేజీ తరువాయి) మారింది. ఈ ఇబ్బందిని అధిగమించేందుకు ధర్నా చౌక్ ఏర్పాటు చేసి ధర్నాలు అక్కడ చేసుకోవాలని సూచించారు. అయినప్పటికీ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాలు తప్పడం లేదు. ఈ పరిస్థితిని చక్కబెట్టకపోతే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉంది. సోమవారం ధర్నా ప్రారంభానికి ముందు నుంచే కలెక్టరేట్ గేట్లు మూసేశారు. నాయకుల ప్రసంగాలు పూర్తయ్యాక అధికారులకు వినతిపత్రం ఇచ్చే సమయం వచ్చింది. ఆ సమయానికి అధికారులు రావాలంటూ వారు నినదించారు. అయితే ఆ విషయంపై అక్కడ ఉన్న పోలీసులు కానీ ఇతరులు గాని లోపల ఉన్న అధికారులకు సమాచారం అందించడంలో జాప్యం జరిగింది. అక్కడికి రావలసిన డిఆర్ఓ ఆలస్యంగా వచ్చారు. ఈలోపే కొందరు గేటు ఎక్కి లోపలికి దూకారు. అక్కడే ఉన్న పోలీసులు వారిని కట్టడి చేయడంలో విఫలమయ్యారు. ఇదే పరిస్థితి గత వారం కూడా చోటుచేసుకుంది. అప్పుడు విద్యార్థుల సమస్యలకు సంబంధించి ధర్నా నిర్వహించారు. అప్పుడు కూడా ధర్నా చేసిన వారు గేట్లెక్కి లోపలికి దూకే ప్రయత్నం చేశారు. అయితే ఆ సమయానికి మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అక్కడే ఉండటంతో వారిని కట్టడి చేయగలిగారు. డిఆర్ఓ వచ్చేవరకు వారిని నిలవరించారు. కానీ తాజా సంఘటనలో ఇన్స్పెక్టర్ మినహా మిగతా అందరూ ఉన్నారు. కానీ వారు ఎవరూ కట్టడి చేయలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆందొళనకారులు కలెక్టరేట్లోకి దూసుకుపోయి ప్రధాన ద్వారం వద్ద ఆగి నినాదాలు చేశారు. అప్పటికి జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆందొళన విషయం తెలిసిన వెంటనే ఆమె అక్కడికి వచ్చారు. అలాంటి సమయాలలో ఆందొళనకారులు తమ సమస్యపై ఇక్కడే పరిష్కారం చెప్పాలంటూ చుట్టుముట్టి నినాదాలు చేసే పరిస్థితి వచ్చే అవకాశాలున్నాయి. అందుకే చాలామంది ఉన్నతాధికారులు నిరసనకారుల వద్దకు వెళ్లారు. కానీ జాయింట్ కలెక్టర్ ధైర్యంగా వెళ్లి వారితో మాట్లాడారు. ఒక దశలో వారు జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వకుండా నినాదాలు చేశారు. పరిస్థితిని కంట్రోల్ చేసే స్థాయిలో జేసీ మాట్లాడడంతో వారు ఆమెకు వినతిపత్రం ఇచ్చారు. పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇవ్వడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అసలీ ధర్నాకు పోలీసులు అనుమతి ఇచ్చారా లేదా అనే విషయం పక్కన పెడితే... పోలీసులు కలెక్టరేట్ గేట్లు మూసివేయడం ఎంతవరకు సమంజసం అని సాధారణ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. సోమవారం నాటి ధర్నాలో కొందరు పోలీసులు అక్కడి వారితో దురుసుగా మాట్లాడటం మరింతగా విమర్శలకు స్థానం కల్పించింది. పోలీసులు కట్టడి చేయలేకపోయారా అని మీడియా ప్రతినిధులు అడిగితే చేతనైతే పేపర్లో రాసుకోండి అని అక్కడ ఉన్న ఒక కానిస్టేబుల్ బహిరంగంగా మాట్లాడటం పోలీసుల పనితీరుకు అద్దం పట్టింది. ఏది ఏమైనా ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తి వ్యక్తపరిచే భావప్రకటన స్వేచ్ఛకు విలువ ఇచ్చి నిరసనలకు అనుమతిచాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత పోలీసులకు ఉందన్న విషయం ఇక్కడ ప్రధానాంశమని ప్రజలు అంటున్నారు.

బాల్య వివాహాల నిరోధానికి సమన్వయంతో కృషిచేద్దాం

నందవరం, అక్టోబరు 16, ,ప్రభాతవార్త: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని వాటి అన్నిశాఖల నిరోధానికి సమన్వయంతో కృషిచేద్దామని ఎంపీపీ లక్ష్మీదేవమ్మ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని ముగతి కనకవీడు గ్రామంలో పొదువు మహిళల అధ్వర్యంలో ఆమె స్వగృహం నందు సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు ప్రొత్స హించేవారిపై కఠిన చర్యలు ఉంటాయని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా మండలంలో పూర్తిగా అరికట్టవచ్చన్నారు. పిల్లలను బడికి మాన్పించి చిన్నవయసులోనే బాల్య వివాహాలు చేయడం వల్ల వారి జీవితాన్ని చిదిమేస్తున్నామన్నారు. ఆడపిల్లల రక్షణకు గాను ప్రతే ్యక చట్టం ఉందని ఆపరేషన్ ముస్కాన్ అపరేషన్స్ స్మైల్ ద్వారా బాలకార్మిక వ్యవస్త నిర్మూలనకు పకడ ్బందిగా కృషిచేయాలన్నారు. బాల్య వివాహాల నిషేదచట్టం 2006 ప్రకారం అమ్మయికి 18 సంవత ్సరాలు అబ్బాయి 21 ఏళ్ళలోపు వారికి వివాహం నేరమని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాల్యంలో పెళ్లిలు ఇష్టం లేని కొంతమంది అమ్మాయిలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన చైల్డ్ హెల్ప్లైన్ నం.1098కు సమాచారం ఇస్తున్నారని ఈహెల్ప్లైన్ నంబరును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఐసిడిఎస్ పోలీస్ శాఖ స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో అధికారులు బాల్యవివాహాలు అరికట్టడానికి కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో కనకవీడు సర్పంచ్ మద్దేశ్వరీ, వైసీపీ కార్యకర్తలు వెంకటరాముడు, పంచాయితీ సెక్రెటరీలు సచివాలయ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికట్టాలి

ఆస్పరి,అక్టోబరు 16,ప్రభాతవార్త : గ్రామాల్లో జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టాలని వెలుగు ఏపిఎం రాఘవేంద్ర అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం స్థానిక కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సం॥లు నిండిన తర్వాతనే అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయాలని తెలిపారు. 18సం॥లు దాటకుండ పెళ్లి చేస్తే ఇబ్బందులు పడతారన్నారు. బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు మస్తాన్,ముద్దరంగన్న,భాస్కర్,అశ్వినికుమార్,ఎస్డిసిసి నరసన్న,మహిళా సమాఖ్య నాయకురాళ్లు,బుక్ కీపర్లు రామకృష్ణ,నరసప్ప, ఫ్రాంచీస్,నల్లారెడ్డి తదితరులున్నారు.

పార్వతీదేవి అలంకరణలో అమ్మవారు

పత్తికొండ,అక్టోబరు 16,ప్రభాతవార్త : పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయం నందు దసరా మహోత్సవాల సందర్భంగా రెండోరోజు సోమవారం కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ పార్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే కన్యకాపరమేశ్వరి అమ్మవారికి వెండిచీరను అలంకరించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఈర్లదిన్నె రమేష్బాబు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయదార్లు వంకదార బదరీనారాయణ కుమారుడు వి రంగనాథ్, న్యూ పల్లవి పేపర్ మార్ట్ కర్నూలు, వంకదారి మురళీకృష్ణ కుమారుడు సాయికృష్ణ అమరావతి శివరామకృష్ణయ్య అండ్ సన్స్,అమరావతి శ్రీనివాసులు అండ్ సన్స్,అమరావతి సత్యనారాయణ అండ్ సన్స్,సముద్రాల నాగరాజు బ్రదర్,పోతుగంటి శ్రీనివాసులు గుప్త అండ్ సన్స్,దేవరశెట్టి శ్రీకాంత్(బెంగళూరు),ఆళ్లగడ్డ శివనారాయణ అండ్ బ్రదర్స్,తొమ్మండ్ర లక్ష్మి నారాయణ(అయ్యప్ప)అండ్ సన్స్ పాల్గొన్నారు.

భవానీదేవి అలంకరణలో వాసవీమాత

గడివేముల, అక్టోబర్16, ప్రభాతవార్త ; మండలకేంద్రంలోని గడివేములలో వెలిసిన ఆర్యవైశ్య కులదైవం శ్రీమత్ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆశ్వీయుజ శుద్ధ విదియ సోమవారం దసరా శరన్నవ రాత్రుల్లో భాగంగా వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ భవానీదేవి అలంకరణలోదర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సత్యనారాయణశర్మ, వసంతలక్ష్మి వాసవీ కన్యకాపరమేశ్వరి మాతను భవానీదేవిగా ప్రత్యేకంగా వివిధ రకాల పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సోదరసోదరీమణులు, పూజ ఉభయదారులు భవానీదేవి అష్టోత్తరము, కుంకుమార్చన చేశారు. అనంతరం మహామంగళహారతి కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వచ్చిన ఆర్యవైశ్య సోదరసోదరీమణులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదన్గుప్తా, కార్యదర్శులు, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

శ్రీదేవి గజ్జలమ్మ దేవి ఉత్సవాలు

ఎమ్మిగనూరు క్రైం,అక్టోబర్ 16 ప్రభాతవార్త: ఈనెల 15వ తేది నుండి 23వ తేది వరకు నిర్వహించే శ్రీదేవి గజ్జిలమ్మ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలి పూజా కార్యక్రమాన్ని రాష్ట్ర వీరశైవ లింగాయత కార్పోరేషన్ ఛైర్మన్ వై.రుద్రగౌడ్ అధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక ఆలంకరణ చేసి పూలతో ఆలంకరించి ఉదయం అమ్మవారికి ఆకుపూజా, అభిషేకం తదితర పూజా కార్యక్రమాలను ఆయన చేతులు మీదుగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ట్రైలర్ రాముడు, హరి తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరులో లింగమయ్య ఉద్వాసన పూజ

మిడుతూరు, అక్టోబర్16, ప్రభాతవార్త ; మండలకేంద్రమైన మిడుతూరులోని బస్టాండుడ ఆవరణలో వెలిసిన లింగమయ్య విగ్రహ ఉద్వాసన పూజా కార్యక్రమాలను పురోహితులు బాలకృష్ణశర్మ, ప్రసాద్శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా లింగమయ్య విగ్రహ ఉద్వాసన కార్యక్రమానికి గణపతి, సర్వే సహస్రనామ, పంచామృత, విశేష అభిషేకం, సహస్ర మాల మంత్ర హోమం, కలశ ఆవాహనం, పూజలు నిర్వహించి హారతి అందించారు. అనంతరం ముఖ్యంగా నూతన లింగమయ్య విగ్రహ జీర్ణోద్ధర కార్యక్రమానికి శ్రీకారం చుట్టే కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం ఉన్న లింగమయ్య విగ్రహ ఉద్వాసనకై గోమాతతో విగ్రహాన్ని కదిలించే కార్యక్రమం చేపట్టారు. దీంతో నూతన లింగమయ్య జీర్ణోద్ధరణ పూజా కార్యక్రమం మొదలయ్యింది. నూతన లింగమయ్య విగ్రహ ప్రతిష్ట వచ్చేనెల 26వ తేదీన జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి డీసీసీ ప్రధాన కార్యదర్శి బహిష్కరణ

- రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి కరుణాకర్ బాబు

కర్నూలుకలెక్టరేట్, అక్టోబర్ 16,ప్రభాతవార్త: రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మరియు జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ అధ్యక్షులు కె.బాబురావుల పై అనుచిత వ్యాఖ్యలుచేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ గుప్తాను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామని రా ష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి కె.కరుణాకర్బాబు తెలిపారు.సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కరుణాకర్బాబు మాట్లాడుతూ డీసీసీ పదవిని నిర్ణయించేది డీసీసీలు,పీసీసీలు కాదని ఏఐసీసీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సిన్సియారిటీకీ,పార్టీ శ్రేయస్సుకు ఎవరైతే కృషిచేస్తారో వారిని గుర్తించి పదవుల్లో కొనసాగే అవకాశం కల్పిస్తుందని తెలిపారు.గతంలో కర్నూలు డీసీసీ అధ్యక్షులుగా కర్నూలు మరియు నంద్యాల ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారని ఆదోని ప్రాంతం నుండి ఇప్పటి వరకు ఎవరు లేనందున పార్టీలో క్రియాశీలకంగా ఉన్నా బాబురావును అధిష్ఠానం ఎన్నుకోవడం జరిగిందని అధిష్ఠానం ఎన్నిక విధానాన్ని ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా తప్పుపట్టడం సరికాదని ఎంతటివారైనా కాని అధిష్ఠానం నిర్ణయాన్ని శిరసావహించాలని అధిష్ఠానం నిర్ణయాన్ని ధిక్కరించినవారిని పార్టీ నుండి బహిష్కరిస్తామని ఈ విధంగా చేసిన ప్రధాన కార్యదర్శి సత్యనారాయణగుప్తాను ఈ క్షణం నుండే కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామని తెలిపారు.గతంలో ఎన్నికల నియమావళి పరిశీలనకు కలెక్టర్ మీటింగ్లకు హాజరై అనుచితంగా ప్రవర్తించినందువల్ల కలెక్టర్ ఫిర్యాదు చేయడంతో వీరి పై చర్యలు తీసుకోవడం జరిగిందని ఎంతటివారైనా సరే అధిష్ఠానం ఆదేశాలను పాటించాల్సిందేనని ధిక్కరించినచో పార్టీ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోడుమూరు ఇన్చార్జ్ దామోదరం రాధాకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలను కలుపుకుని కాంగ్రెస్ పార్టీ సమన్వయ పాలన చేస్తుందని అలాంటి వ్యక్తి పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజును పరుషపదజాలంతో మాట్లాడడం నూతన జిల్లా అధ్యక్షులు బాబురావును రౌడీ,గుండా అని సంబోధించడం తప్పుఅని కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు తెలియని వాళ్లే ఈ విధంగా మాట్లాడతారని కాబట్టి వారిని బహిష్కరించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్,ఐఎన్టీయుసీ జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న,ఆదోని కోఆర్డినేషన్ సభ్యులు బి.నీలకంఠప్ప,పీసీసీ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మినారాయణ,మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షులు నూర్ అహమ్మద్,మైనార్టీసెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజాహుస్సేన్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

నీతి నిజాయితీ ఉన్న తహసీల్దార్లను డిప్యూటేషన్ వేయడం సిగ్గుచేటు

పత్తికొండ,అక్టోబర్16,ప్రభాతవార్త: నీతి నిజాయితీ ఉన్న తహసీల్దార్లను డిప్యూటేషన్ వేయడం సిగ్గుచేటని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల రమేష్ అన్నారు.పత్తికొండ రెవెన్యూ డివిజన్ కార్యాలయం నందు ధర్నా చేపట్టారు.తుగ్గలి మండలం తహసీల్దార్ బాధ్యతలు చేపట్టి దాదాపు 12 నెలలు అవుతున్నా ఆయనను బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రైతులు భూ సమస్యలు 20 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న న్యాయసమైన సమస్యలను వెంటనే పరిష్కరించడంతో ప్రజల అభిమానం పొందారన్నారు.నీతి నిజాయితీగా ఉంటూ అవినీతికి పాల్పడకుండా రాజ్యాంగానికి లోబడి చట్టం ద్వారా ప్రజా భూసమస్యలను పరిష్కరించడమైందన్నారు.ఇలాంటి తహసీల్దార్ను పత్తికొండ నియోజకవర్గ ప్రజాప్రతినిధి తాను చెప్పిన అక్రమ భూసమస్యలు చేయలేదని ఉద్దేశ్యంతో కుట్రపన్ని ఉద్దేశ్యపూర్వకంగా కర్నూలు కలెక్టర్ ఆఫీస్కు డిప్యూటేషన్ మీద పంపడమైందని ఇది చాలా బాధాకరమని ఈ అన్యాయాన్ని పత్తికొండ నియోజకవర్గ ప్రజాప్రతినిధి మాటలు విని అక్రమ భూసమస్యలను చేసిన క్రిష్ణగిరి తహసీల్దార్ వెంకటేశ్వర్లు,రామచంద్రరాజు సస్పెండ్ అయి ఇంటికి పంపడమైందని ఇలాంటి అవినీతి పనులు చేయనందుకు తుగ్గలి తహసీల్దార్ను ప్రజాప్రతినిధి కర్నూలుకు డిప్యూటేషన్ మీద పంపడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు.వెంటనే తుగ్గలి తహసీల్దార్ డిప్యూటేషన్ను రద్దుచేసి తుగ్గలికి వేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాదాపురం గిద్దయ్య మాదిగ,ఆదోని,పత్తికొండ ఉమ్మడి ఇన్చార్జ్లు రామాంజనేయులు,తుగ్గలి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు,ఆంజనేయులు,చెన్నకేశవులు,హరి,మల్ల

విస్తృతంగా వాహనాల తనిఖీ

జూపాడుబంగ్లా ,అక్టోబర్ 16, ప్రభాతవార్త : జిల్లా ఎస్పి రఘు వీరారెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ మారుతీ శంకర్ ఆధ్వర్యంలో కెజిపై రోడ్డుపై పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం మండ్లెం-నందికొట్కూరు మధ్యలోని రబ్బాని గోడౌన్ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహించి, ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రవాణా శాఖ నిభందనలు ఉల్లఘించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.వాహనదారులు తప్పనిసరిగా ధృవీకరణ పత్రాలు,లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్ళాల్సి వస్తుందన్నారు.

జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

పెద్దకడుబూరు రూరల్,అక్టోబరు 16,ప్రభాతవార్త : జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని సిపిఐ,రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం కర్నూలులో జరిగే ధర్నాకు మండలంలోని సిపిఐ నాయకులు బయలుదేరివెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్,రైతుసంఘం తాలుక కార్యదర్శి ఆంజనేయలు మాట్లాడుతూ ఖరీఫ్ సీజనలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు వేసిన పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇంత జరిగినా కూడా ఒక్క అధికారి కానీ,ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ కర్నూలు కలెక్టరేట్ వద్ద సిపిఐ,రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఈ ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు జాఫర్,రెక్కల గిడ్డయ్య,తిక్కన్న,వీరేష్,గోపాల్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బోర్లు ఉన్న రైతులకే వేరుశనగ విత్తనాలు పంపిణీ

దేవనకొండ,అక్టోబరు 16,ప్రభాతవార్త : రబీసీజన్‌కు సంబంధించి బోరు కరెంటు బిల్లు ఉన్న రైతులకు మాత్రమే వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయాధికారి సురేష్‌బాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రబీ సీజన్‌లో హంద్రీనీవా నీటి ద్వారా రైతులు అధికంగా వేరుశనగ ఇతరిత్ర పంటలు సాగు చేయడం జరుగుతుందని అయితే రెండ్రోజుల నుండి హెచ్‌ఎన్‌ఎస్ అధికారులు ఇచ్చిన స్టేటమెంట్ ఆధారంగా బోర్లు ఉన్న రైతులకే వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. హెచ్‌ఎన్‌ఎస్ వాటర్ కొన్ని పంటలకు మాత్రమే అందుతాయని కావున వేరుశనగ లాంటి పంటలకు చివరి వరకు నీరు వచ్చే అవకాశాలు అనుమానంగా ఉన్నందున రైతు సోదరులు తక్కువ పంట కాలం ఉన్న పంటల వైపు మొగ్గు చూపవలసిందిగా ఆయన కోరారు.

17వ విడత సామాజిక తనిఖీపై సమన్వయ సమావేశం

పగిడ్యాల, అక్టోబరు 16,ప్రభాతవార్త : జాతీయ ఉపాధి హామీ పథకం కింద పగిడ్యాల మండలంలో 2022-23ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులపై 17వ విడత సామాజిక తనిఖీగురించి సమన్వయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, ఎస్ఆర్‌పి నీలకంఠం మాట్లాడుతూ తనిఖీ బృందంనకు ఆడిట్ సమర్థవంతంగా జరిగే విధగా ఉపాధిహామీ సిబ్బంది సహకరించాలన్నారు. పీల్డ్‌లో అన్ని పనులను చూపించాలన్నారు. అదేవిధంగా పిఆర్ ఎస్ఎస్ఏ కి సంబందించిన పనులను కూడా తనిఖీ బృందం నకు చూపించాలన్నారు. ఈ సమావేశంలో పిఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎపిఓ మద్దిలేటి, ఈసి కాశీం ఆశోక్, డిఆర్‌పిలు, టీఏలు ఎఫ్‌లు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం కార్యక్రమంపై అవగాహన

కర్నూలు అర్బన్, అక్టోబరు 16,ప్రభాతవార్తః జగనన్న ఆరోగ్యసురక్ష పథకంలో భాగంగా చేతుల పరిశుభ్రతపై స్లిప్‌బుక్ ద్వారా అవగాహన కార్యక్రమం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం బొల్లవరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని చేతులు శుభ్రంగా కడుక్కోవడం ద్వారా అతిసారా వ్యాధులు, శ్వాసకోశ వ్యాధులను నివారించవచ్చునని తెలిపారు. ముఖ్యంగా భోజనం చేసే ముందు మలవిసర్జన చేసిన తరువాత ఏదేని తినుబండారాలను చేతిలో తీసుకునేముందర, తినే ముందర అనారోగ్యంగా ఉన్నవారికి సేవ చేసే ముందు, తరువాత వంట వండే ముందు కూరగాయలు, లేక ఏదేవి వంటసామాగ్రి తాకేముందు తుమ్మిన, దగ్గినా, ముక్కులను శుభ్రం చేసిన తరువాత పిల్లల మలశుభ్రం చేసిన తరువాత ఏదైన వస్తువులను, ఇళ్లలేక ఎక్కడైనా శుభ్రం చేసిన తరువాత ఎదిగిన అడపిల్లలైతే శానిటరీ ప్యాట్స్‌మరియు అన్ని ముఖ్య సందర్భాలలో సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్బీఎస్‌కే హేమలత, కల్లూరు వైద్యధికారి డా.శైలేష్ కుమార్, డా.ఆనందర్‌కుమార్, వైద్యనిపుణులు పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం జగనన్న ఆరోగ్య సురక్ష

తుగ్గలి,అక్టోబరు 16,ప్రభాతవార్త : దేశానికే ఆదర్శం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని ఉప్పర్లపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి,సురేంద్రనాథ్ రెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శమన్నారు. ప్రజా ఆరోగ్యానికి పెద్దపీఠ వేస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబం దగ్గరకు వైద్యులను,ఆరోగ్య కార్యకర్తలను పంపి ఆరోగ్య సురక్ష ద్వారా అనుభవజ్ఞులైన వైద్యులచే వైద్యం అందించడం గొప్ప విషయమని కొనియాడారు. రాష్ట్రంలో ఎంతోమంది నిరుపేదలు అనారోగ్యంతో సరైన వైద్యం అందక వైద్య ఖర్చులు భరించలేక పేదరికంలోకి వెళ్లిపోతున్నారన్నారు. అలాంటి సమయంలో సిఎం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అద్వాన్నంగా ఉన్న ప్రజారోగ్య వ్యవస్థకు జీవం పోశారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా టెస్టులు ఖరీదైన మందులు ఉచితంగా ఇస్తున్నారన్నారు. ఇంతలా పేదప్రజలకు మంచి చేయాలని పరితపిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు మరోసారి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామాంజనేయులు,ఎంపిటిసి రాందాస్ నాయక్, రైతు ఉత్పత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు భీమా నాయక్,ఎంపిడిఓ సావిత్రి,వైద్య సిబ్బంది,విఆర్ఓ గోవిందప్ప,పంచాయతీ సెక్రటరీ రామాంజనేయులు,శీను,ఫీల్డ్ అసిస్టెంట్ రాజు నాయక్,అంగన్‌వాడి సిబ్బంది, ఆశాలు,సచివాలయ సిబ్బంది,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

167వ జాతీయ రహదారి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

ఆలూరు,అక్టోబరు 16,ప్రభాతవార్త : 167వ జాతీయ రహదారి పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం నాయకులు నారాయణస్వామి,మండల కన్వినర్ షాకీర్‌లు సోమవారం జిల్లా కలెక్టర్ సృజనను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆలూరు ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో వారు మాట్లాడుతూ 167వ జాతీయ రహదారి పనులను ఆదోని నుండి చింతకుంట వరకు విస్తరణలో భాగంగా నూతన బిటి రోడ్డు నిర్మాణాన్ని ఎస్ఆర్‌కె కన్‌స్ట్రక్షన్ గుత్తేదారు నాలుగేళ్లుగా నత్తనడకన పనులు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని బెలగుండ ఆంజనేయస్వామి విగ్రహ ఆవరణలో తొలిగేటు నిర్మాణం కొరకు ఉన్న రోడ్డును తవ్వి గుంతల మయంగా ఏర్పాటు చేశారన్నారు. పట్టణంలోని ఇరువైపులా ఉన్న చిన్నా,చితక దుకాణదారులను తొలగించి డ్రైనేజీ,రోడ్డు చేస్తామని దుకాణాలు తొలగించి వారి జీవనోపాధిపై దెబ్బతీశారని వాపోయారు. జాతీయ రహదారి కావడంతో నిత్యం దుమ్ము,ధూళితో పాటు గుంతల మయంగా మారి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇబ్బందులను గుర్తించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని వారు కలెక్టర్‌ను కోరారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ సృజన సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే పనులు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మైనా,గోవర్ధన్,దుకాణ దారులు మారెప్ప,రామదాసు,హుసేని,చంద్ర,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పెద్దతుంబళంలో జగనన్న ఆరోగ్య సురక్ష

ఆదోని రూరల్,అక్టోబరు 16,ప్రభాతవార్త : మండల పరిధిలోని పెద్దతుంబళం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సోమవారం సర్పంచ్ ఉచ్చప్ప అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపిడిఓ గీతావాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం పేదప్రజలకు ఓ వరం లాంటిందన్నారు. అనారోగ్య సమస్యలున్న వారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మంచాల మౌలాసాబ్,కవాసి భాగ్యలక్ష్మి,డిప్యూటి డిఎంహెచ్ఓ సత్యవతి, డాక్టర్లు నీలోఫర్, ఇమ్రాన్, జుబెరియా, మయూర్ కుమార్, పిఎంఓ సురేష్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఎంపిహెచ్ఓ లక్ష్మినారాయణ,సిహెచ్ఓ కస్తూరిబాయ్,ఆరోగ్య కార్యకర్తలు,ఆశాలు,సచివాలయ సిబ్బంది,గ్రామపెద్దలు,వాలంటరీలు పాల్గొన్నారు.

నందికోట్కూరు టౌన్ పిఎస్‌కు సిఐగా జి ప్రకాష్ కుమార్

నంద్యాల క్రైం, అక్టోబరు 16,ప్రభాతవార్తః నంద్యాల జిల్లా నందికోట్కూరు పిఎస్ సిఐగా జి ప్రకాష్ కుమార్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన ప్రకాష్ కుమార్ తిరుపతి జిల్లాలో డ్రాక్వపేట పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో పదోన్నతి పొంది తిరుపతి విఆర్‌లో ఉన్నారు. అటు పిమ్మట డిఐజి సెంథిల్‌కుమార్ అదేశాల మేరకు నంద్యాల జిల్లా నందికోట్కూరు పోలీస్‌స్టేషన్‌కు ఇన్‌స్పెక్టరుగా బదిలీ అయ్యారు. అంతకు ముందు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చంతో అందించి కలుసుకున్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

నంద్యాల హాస్పటల్, అక్టోబరు 16,ప్రభాతవార్తః ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయంగా వైసీపీ ప్రభుత ం పనిచేస్తుందని 11వ వార్డు కౌన్సిలర్ ఎస్ఎండి తమీమ్ పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎమ్మెల్యే శిలా ్ రవిచంద్రకిశోర్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం హరిజన వాడ పట్టణ ఆరోగ్యకేంద్రం నందు, 11వ వార్డు చాండ్‌బడ సచివాలయ పరిధిలో నివసించుచున్నటువంటి ప్రజలందరికి ఉచితంగా పలు రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగింది. కార్యక్రమంలో అర్థోఫెడిక్ (ఎముకలు)పిడియాట్రిక్ (చిన్న పిల్లల) న్యూరాలజిస్టు (నగరముల సంబంధం)అఫ్తామాలిక్ (కంటి సమస్యలు) గైనకాలజిస్ట్ (స్త్రీ సంబంధ వ్యాధులు)జనరల్‌ఫిజిషియన్, స్కిన్, బిపి, షుగర్, గ్యాస్టిక్ ప్రాబులమ్స్ మొదలైన పరీక్షలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమం నందు కంటి చూపు సంబంధిత సమస్యలు ఉన్నటువంటి వృద్దులకు 11వ వార్డు చాండ్‌బడా కౌన్సిలర్ తమీమ్ చేత వారికి కంటి అద్దాలు ఇప్పించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు రవిచంద్రారెడ్డి, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా.అంకిరెడ్డి, మెప్మా భాస్కర్‌రెడ్డి, సచివాలయ అడ్మిన్ మక్బుల్ వుసేన్, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టును నిరసిస్తు శాంతియుత సైకిల్ ర్యాలీ

కర్నూలు న్యూసిటి, అక్టోబరు 16,ప్రభాతవార్తః తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తు నగరంలో టిడిపి పార్టీ బిసిసెల్ అధ్వర్యంలో శాంతియుత సైకిల్ ర్యాలీ జిల్లా పరిషత్ కార్యాలయం నుండి టిడిపి పార్టీ కార్యాలయం వరకు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి బిసి సాధికారసమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, బిసిసెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు జేమ్స్, వివిధ్న ప్రతిభావంతుల నాయకులు యల్లప్ప, టిడిపి నాయకులు నాగరాజు యాదవ్, విజయ్, మహేష్, బజారన్న తదితరులు పాల్గొని రాజ్యంగ సృష్టికర్త డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయకుండా మీ రాజ్యాంగాన్ని అమలు చేసే విధంగా వైసీపీ నాయకులకు, ఈసైకో ముఖ్యమంత్రికి బుద్ది ప్రసాధించాలని ప్రార్థించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఈసైకో ముఖ్యమంత్రి పాలనలో సైకో ముఖ్యమంత్రి బహిరంగ సభలు పెట్టుకోవచ్చు కానీ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లు బహిరంగ సభలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకోవడం సిగ్గుచేటన్నారు. అక్రమాలు అన్యాయాలపై ప్రశ్నిస్తే, మాకు అన్యాయం జరిగిందని గొంతు ఎత్తి మాట్లాడితే వారిపై కేసులు పెట్టి అధికారాన్ని అడ్డం పెట్టుకొని వారిని వేధించడం జరుగుతుందన్నారు. ఈసైకో ప్రభుత్వానికి, సైకో ముఖ్యమంత్రికి ప్రజాక్షేత్రంలోనే ప్రజలు తగిన బుద్ది చెప్తారన్నారు.

బాలత్రిపుర సుందరిదేవిగా పెద్దమ్మ తల్లి

నందవరం, అక్టోబరు 16,ప్రభాతవార్తః నవరాత్రుల ఉత్ ్సవాల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని టి సోమలగూడురు గ్రామంలో పెద్దమ్మ తల్లి, మాచాపురం గ్రామంలో కోటీశ్వరదేవి మాత దేవాలయాల్లో అమ్మవారు శ్రీ బాలత్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ పూజారి బొగ్గరి తిరుమలరెడ్డి అర్చకులు శ్రీదర్ స్వామి అమ్మవారికి పంచామృత సహిత పంచసూక్తములతో అభిషేకం, పుష్పార్చన, కుంకుమార్చన, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంకా ఏడు రోజుల పాటు అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనం ఇవ్వనున్నారు. నవరాత్రుల్లో రెండవ రోజు భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయండి

చాగలమర్రి,అక్టోబర్16,ప్రభాతవార్త: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ఎంపిపి వీరభద్రుడు పిలుపు నిచ్చారు. సోమవారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో బాల్యవివాహాల పై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టప్రకారం నేరమని,తల్లిదండ్రులు తమ పిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండానే వివాహాలు చేయవద్దని సూచించారు.ప్రజలు బాల్య వివాహాల పై అవగాహన కలిగి ఉన్నప్పుడే తప్పిదాలు జరగకుండా ఉంటాయన్నారు.ఐడీఓఎస్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు బాల్యవివాహాల పై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ బాయి,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,ఉపసర్పంచ్ ఓబులేసు,వెలుగు సీసీ దిల్షద్,చాండ్‌బాషా,పవన్‌కుమార్,అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మచారిణి అలంకారంలో శ్రీ చౌడేశ్వరిమాత

బనగానపల్లె,అక్టోబర్16,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాతదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు బ్రహ్మచారిణి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది.ఆలయ ఈవో వివిఎస్ఎస్ రామానుజన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు అమ్మవారికి రోజుకు కాలం చొప్పున నిర్వహిస్తున్నారు.సోమవారం రెండవ రోజు అమ్మవారికి పంచామృతాభిషేకం,సహస్ర నామ పూజలు విశేషంగా నిర్వహించారు.

ఆరోగ్య సురక్షను పేదప్రజలు వినియోగించుకోవాలి

కౌతాళం,అక్టోబర్ 16,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షను పేదప్రజలు వినియోగించుకోవాలని ఎస్సి,ఎస్టి కమీషన్ ఛైర్మెన్ విక్టర్ ప్రసాద్ అన్నారు.సోమవారం మండల పరిదిలోని ఎరిగేర గ్రామంలో సర్పంచ్ గోవిందు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా మన రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున ప్రజలందరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్బరాజు,తహశీల్దార్ రామేశ్వర్‌రెడ్డి,ఆర్ఐ రాజశేఖర్,పంచాయతీ కార్యదరి ్ యోగేశ్వర్‌రెడ్డి వైసిపి నాయకులు నీలకంఠరెడ్డి,డాక్టర్లు రామశిరీష,ఇమ్మానుయేలు, ఆనందరావు,మనోజ్‌కుమార్,ఐసిడిఎస్ సూపర్ వైజర్ కాత్యాయిని సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

భూములకు హక్కు కల్పించాలి-ఏపి ఎమ్మార్పీఎస్

వెల్దుర్తి,అక్టోబర్16,ప్రభాతవార్త : దళితులు సాగుచేసుకుంటున్న భూములకు హక్కు కల్పించాలని ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దాదిపోగు నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆయన మండల నాయకులతో కలిసి సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ మండలంలోని ఎస్.బోయినపల్లి,గోవర్ధనగిరి,రత్నాపల్లి,రామళ్లకోట,వెల్దుర్తి,నూదేపల్లి,లక్ష్మీనగరం,నరసాపురం గ్రామాల్లోని దళితులు ఎక్కువగా ప్రభుత్వ భూములు సాగుచేస్తున్నారన్నారు.వీరికి అసెస్డ్‌మెంట్ కమిటీ ద్వార హక్కు కల్పించి పట్టా,పాసు పుస్తకం ఇవ్వాలన్నారు.అనంతరం నవీన్,నాయకులు,ఆయా గ్రామాల దళిత రైతులతో కలిసి తహశీల్దార్ శివరాముడకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాముడు,దానియేలు,టైలర్ క్రిష్ణ,రామగిడ్డయ్య,హనుమంతు,పుల్లయ్య,పెద్దరంగడు,యల్లయ్య,వెంకటేష్,అయ్యన్న,మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ అనస్థీషియా డే దినోత్సవం

కర్నూలు అర్బన్, అక్టోబరు 16, ప్రభాతవార్తః కర్నూలు వైద్య కళాశాల న్యూ లెక్చరర్ నందు ప్రపంచ అనస్థీషియా డే కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వి రంగారెడ్డి తెలిపారు. తొలిసారిగా అనస్థీషియా ఇచ్చి శస్త్రచికిత్స చేసిన రోజుకు గుర్తుగా ఈ దినోత్ ్సవాన్ని జరుపుకుంటారు అని గుర్తుచేశారు. ప్రపంచ అనస్థీషియా డే పురష్కరించుకొని పలు వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రిలోని పేషె ంట్లకు ఎటువంటి సర్జరీ చేయాలనుకున్న అనస్థీషియా వైద్యుల పాత్ర కీలకమని తెలియజేశారు. ఈకార్యక్రమానికి కర్నూలు వైద్యకళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ డా.హరిచరణ్, ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ డా.వె ంకటేశ్వర్‌రావు, ఎమర్జేన్సీ హెచ్వోడి డా.రాంశివనాయక్, అనస్థీషియా హెచ్ఓడి డా.విశాల, కర్నూలు వైద్యకళాశాల పూర్వపు వైద్యులు డా.సుధీర్, డా.నరసింహారెడ్డి, డా.రామకృష్ణ,డా.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులు పెట్టడం అన్యాయం

ప్యాపిలి అక్టోబరు16(ప్రభాతవార్త): టిడిపి నాయకులపై గంజాయి కేసులు నమోదు చేయడం అన్యాయమని టిడిపి నాయకులు అంకిరెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని రెండువార్డుకు జరిగిన ఉప ఎన్నికలలో టిడిపి విజయానికి కృషి చేసిన టిడిపి నాయకులు జక్కిరెడ్డి గోపాల్‌రెడ్డిపై వైకాపా కార్యకర్తలు స్థానిక కోత్తబస్టాండు వద్ద దాడి చేశారని పేర్కొన్నారు. తమపై జరిగిన దాడిపై పిర్యాదు చేయడానికి వెళ్ళిన టిడిపి నాయకునిపై పోలీసులు వైకాపా నాయకుల మాటలు విని ఎటువంటి విచారణ చేయకుండ గోపాల్‌రెడ్డిపై గంజాయి కేసును బనాయించి సబ్‌జైలుకు పంపడం దారుణమని ఖండించారు. అక్రమ కేసు నమోదుపై పోలీసు ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని, అవసరమైతే ప్రవేట్ కేసు వేస్తామని ప్రకటించారు. అదే విధంగా కోమ్మేమర్రిలో టిడిపి కార్యకర్తలు బోయ రంగస్వామిపై వైకాపా నాయకులు దాడి చేశారని తెలిపారు. దాడి చేసిన వైకాపా నాయకులపై కాకుండ గాయపడిన టిడిపి కార్యకర్తపై రాచెర్ల ఎస్సై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారని విమరి ్శంచారు. టిడిపి నాయకులపై అక్రమ కేసులను బనాయిస్తున్న పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి నాయకులు గోల్ల రామ్మోహన్, చిన్న సుంకయ్య, ఎర్రగుంట్లపల్లె వెంకటేశ్వరరెడ్డి, చల్లా వీరా, నాగేంద్ర, ఎస్‌కె.వలి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణదేవిగా అమ్మవారు

బండిఆత్మకూరు, అక్టోబరు 16,ప్రభాతవార్తః నల్లమల అటవీప్రాంతంలో వెలసిన శ్రీఓంకారక్షేత్రంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు అన్నపూర్ణదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి రెండవరోజు మహాగణపతి పూజ, మహాలక్ష్మీ మహాకాళి, మహాసరస్వతి, కలశపూజ, ఏకవార రుద్రాభిషేకం, అన్నపూర్ణదేవిగా అలంకరణ చేసి కుంకుమార్చన నిర్వహించారు. సోమవారం కావడంతో అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని కాయకర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.శ్రీగంగా ఉమ సమేత ఓంకార సిద్దేశ్వరస్వామిని ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉభయ దాతలు కొండారామిరెడ్డి కుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు చక్రపాణి, మృగపాణిశర్మ, ఈరన్నస్వామి, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

'ఎమ్మార్పీఎస్ వార్షికోత్సవ వేడుకలు జయప్రదం చేయండి'

కొలిమిగుండ్ల, అక్టోబరు 16, ప్రభాతవార్త : ఎపి ఎమ్మార్పీఎస్ 10వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలనిఎమ్మార్పీస కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు క్రిష్ణయ్యమాదిగ పిలుపు నిచ్చారు. సోమవారం వార్షికోత్సవ వేడుకలకు సంభందించిన కరపత్రాలను బెలుంశింగవరం గ్రామంలో మహిళా కార్యకర్తల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈనెల 18వ తేదీన కర్నూల్ నగరంలోని చెక్‌పోస్టు వద్ద గల దేవిశ్రీ ఫంక్షన్ హాల్ నందు ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఎమ్మార్పీస్ కార్యకర్తలంతా ఈ కార్యక్రమానికి తరలివచ్చి ఎమ్మార్పీస్ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. మహిళా కార్యకర్తలు తిమ్మక్క, కంబక్క, సావిత్ర

పేదల అరోగ్యమునకు పెద్ద పీట - ఎంఎల్ఎ శిల్పా, యంపి పోచా

రూ కోటి 25లక్షలతో నిర్మించిన అర్బన్‌హెల్త్ సెంటరు ప్రజలకు అంకితము

నంద్యాల,అక్టోబరు 16,ప్రభాతవార్తప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదప్రజల అరోగ్యము గురించి ప్రత్యేక శ్రద్ద వహిస్తు వారికి మెరుగైన వైద్యమును అందిస్తు అరోగ్యమునకు పెద్ద పీట వేస్తున్నారని యంపి, పోచాబ్రహ్మనందరెడ్డి, ఎంఎల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డిలు న్నారు. నంద్యాల పట్టణంలోని వైయస్‌ఆర్ నగరులో రూ 1కోటి 25లక్షలు నిర్మాణము చేపట్టిన వైయస్‌ఆర్‌అర్బన్ హెల్త్ సెంటరును యంయల్ఎ శిల్పా, యంపి పోచాలు లాంచనంగా ప్రారంబించి అక్కడి పేదలకు అంకితము చేశారు. ఈ సందర్భముగా యంపి, యంయల్ఎ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల అరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెరుగైన వైద్య సేవలను అందించేందుకు మెడికల్ కాలేజి,జిల్లా ప్రభుత్వం సర్వజన హస్పటల్ అబివృద్ది ,అర్బన్ హెల్త్ సెంటర్లప్యామిలీ డాక్టర్స్ కాన్సెప్ట్,ఇంటింటికి వెళ్లి పేదలకు వైద్య సేవలను అందించే ప్రతిష్టాత్మకమైన జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పట్టనాల్లో గ్రామాల్లో ప్రత్యేక క్యాంపుల ద్వారా స్పెషలిస్టు వైద్యులను అందుబాటులో ఉంచి పేదలకు ఉచిత చికిత్సలను చేస్తున్నారని చెప్పారు. పేదలకు ఉచిత చికిత్సలతో పాటు వైద్య పరీక్షలు చేసి మందులను కూడా పంపిణీ చేస్తున్నారని చెప్పారు. అలాగే అవసరమైన వారికి అపరేషన్‌లను ఉచితముగా చేస్తున్నారని చెప్పారు. ఇందులో బాగంగనే నంద్యాల పట్టణంలోని వైయస్‌ఆర్ నగరులో అర్బన్ సెంటరును ప్రారంబించామన్నారు. వైయస్‌ఆర్ నగరు, నందమూరి నగరు బుడగ జంగాల కాలనీ టిడ్కో గృహ సముదాయాల్లో నివస్తున్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి వచ్చాయన్నారు. వీరందరికి సమీపములోనే వైద్య సేవలను అందించేందుకు అర్బన్ హెల్త్ సెంటరును ప్రారంబించడమే చాలా సంతోషముగా ఉందని చెప్పారు.పేదప్రజలు అరోగ్య చికిత్సలను సద్వినియోగము చేసుకోవాలని కోరారు.దివంగత వైయస్‌ఆర్ హయాములో మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి పేదల ప్రజల సొంతింటి కళను నేరవేర్చేందుకునంద్యాల పట్టణ సమీపములో వైయస్‌ఆర్ నగరు కాలనీని ఏర్పాటు చేసి వారికి అవసరమైన మౌలిక సదుపాయలను

కల్పించడము జరిగిందన్నారు. అయితే మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైయస్‌ఆర్ నగరును మరింత అబివృద్ది చేయడానికి అదనపు నిదులను కేటాయించి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని చెప్పారు. వైయస్‌ఆర్ నగరు,నందమూరి నగరు విస్తీర్ణంలో చాలా పెద్ద కాలనీలని ఈకాలనీలను అబివృద్ది చేయడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాకు భాష వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీదరు, చైర్మన్ మాబున్నీసా, పాంపావలి, కౌన్సిలర్లు సావిత్రమ్మ, వార్డు ఇంచార్జి రమణ, మున్సుపల్ కమీషనరు రవిచంద్రారెడ్డి,రాష్ట్ర అప్కో డైరెక్టరు సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆరోగ్యమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం-పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

వెల్దుర్తి,అక్టోబర్16,ప్రభాతవార్త : నిరుపేదల ఆరోగ్యమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలో సోమవారం హరిజనవాడ ఎంపిపిఎస్ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీదేవి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,ఎంపిటిసిలతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వైద్యశిబిరాన్ని ఆమె పరిశీలించి రోగులతో మాట్లాడారు.వైద్యసేవలపై డాక్టర్లను పలకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న) ప్రభుత్వంలో నిరుపేదలకు ఇంటి వద్దకే వైద్యసేవలను అందిస్తున్నారన్నారు.నిరుపేదలకు కార్పొరేట్ తరహాలో వైద్యం అందించాలన్నదే జగనన్న ధ్యేయం అన్నారు.అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే శ్రీదేవి చూశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు,ఎంపిడిఓ శ్రీనివాసరావు,ఇఓఆర్డీ నరసింహులు,పిఆర్ ఏఇ సురేంద్రరెడ్డి,ఏఓ అక్బర్‌బాష, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,ఎంపిటిసిలు,ఇఓ నాగేశ్వర రావు,నాయకులు వెంకటనాయుడు,జి.యస్.ఆరిఫ్,రాజు, దేవరాజ్,డేవిడ్ పాల్గొన్నారు.

-గోవర్ధనగిరిలో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీదేవి భూమి పూజ..

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో జెజెఎం గ్రాంటు కింద ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీదేవి వేదవండితుల మంత్రోచ్చరణల మధ్య వైకాపా నాయకులు,అధికారులతో కలిసి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే వైకాపా ప్రభుత్వ ధ్యేయమన్నారు.మీ గ్రామానికి గత ప్రభుత్వంలో త్రాగునీరు అందించలేకపోయారన్నారు.మీ గ్రామానికి దివంగత నేత చెరుకులపాడు నారాయణరెడ్డి పైపులైన్ ద్వారా త్రాగునీరు ప్రజల సౌకర్యం కోసం దాహర్తిని తీర్చేందుకు అందించారని గుర్తుచేసుకున్నారు. వైకాపా నాయకులు జయరాముడు,రంగడు,సీతారామయ్య,కేశవ తదితరులు పాల్గొన్నారు.

సైకోను ఇంటికి పంపుదాం....

గడివేముల, అక్టోబర్16, ప్రభాతవార్త ; సైకో జగన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో చిత్తువిత్తుగా ఓడించి ఇంటికి పంపుదామని గౌరు దంపతులు ప్రజలకు పిలుపునిచ్చారు. మంచాలకట్టలో బాబుతో నేను.. రచ్చబండ... బాబు షూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వైసీపీ దుర్మార్గపు పాలన, చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరించేందుకు ప్రజల్లోకి వెళ్లారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరించారు. తేదేపాను బలహీనపరిచేందుకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రని ప్రజలకు వివరించారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా తేదేపా విజయం ఆగదని అన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టడం ద్వారా టీడీపీని బలహీనం చేయాలన్న వైకాపా ఆటలు సాగవని ఆమె హెచ్చరించారు. చంద్రబాబు అక్రమఅరెస్టును ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట వేస్తూ ఆరు పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, మహాశక్తి దీపం పథకం కింద ఒక్కొక్క కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్‌లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. అన్నదాత పథకం కింద ఒక్కొక్క కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేలు ఇస్తామన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. ఇంటింటికి మంచినీటి రక్షిత పథకాన్ని తీసుకొస్తామని, ప్రతి వర్గానికి గతంలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన అన్ని పథకాలను పునరుద్ధరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మంచాలకట్ట శ్రీనివాసరెడ్డి, మురళీరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి, పంట రామచంద్రారెడ్డి, అనసూయమ్మ, శ్రీనివాసులు, ఎస్ఏ ఫరూక్, షేక్షావలి, సీతారామిరెడ్డి, సుభద్రమ్మ, గంగాధర్‌రెడ్డి, వడ్డు లక్ష్మిదేవి, రాజునాయక్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మనప్రభుత్వం
: ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె,అక్టోబర్16,ప్రభాతవార్త: అవుకు మండలంలోని గుండ్లశింగవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు.గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,నియోజకవర్గ వైసీపీ యువనాయకులు కాటసాని ఓబులరెడ్డి,బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి,గుండ్లశింగవరం సర్పంచ్ కాటసాని రమాకాంత్‌రెడ్డి,అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలకు గ్రామస్తులు పెద్దఎత్తున పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.ముందుగా ఆంజనేయస్వామి,చౌడేశ్వరిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గ్రామంలోని సమస్యలను స్వయంగా మాట్లాడి తెలుసుకుని గ్రామ సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశిస్తూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు స్వయంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ప్రజా సమస్యలను ప్రజల నుంచి స్వయంగా తెలుసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గడ్డం ఆదినారాయణరెడ్డి, ఎంపిటిసి ఉమ్మడి పార్వతమ్మ,వైసీపీ నాయకులు కాటసాని అంకాల్‌రెడ్డి,కాటసాని శివారెడ్డి, నారపుగారి శివారెడ్డి,కాటసాని లక్ష్మిరామిరెడ్డి, చిట్టెపు మద్దిలేటిరెడ్డి, కాటసాని హనుమంతరెడ్డి,ఉమ్మడి పుల్లారెడ్డి,ఉమ్మడి పెద్దమునిరెడ్డి,నారెడ్డి చిన్నఈశ్వర్‌రెడ్డి,గడ్డం రామిరెడ్డి,సంగిరెడ్డి శివారెడ్డి,ఉమ్మడి రాంపుల్లారెడ్డి,గొల్ల మద్దిలేటి,మాల చెన్నయ్య,మాదిగ వెంకటేశ్వర్లు,మాదిగ చంద్ర,రామదాసు,కేశాలు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు,మండల అధికారులు,గ్రామ సచివాలయ సిబ్బంది ,వలంటీర్లు, గృహసారథుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బీసీని దేవిశరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించిన ఆర్యవైశ్యులు

బనగానపల్లెరూరల్,అక్టోబర్16,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు సోమవారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డిని దసరా పండుగ సందర్భంగా ఈనెల 15వ తేది నుండి 26వ తేది వరకు శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా నిర్వహించే దేవిశరన్నవరాత్రుల ఉత్సవాలకు హాజరుకావాలని ప్రపంచ ఆర్యవైశ్య సంఘం నంద్యాలజిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య అధ్యక్షతన కోవెలకుంట్ల పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు ఆహ్వానపత్రికను అందజేసి ఆయన నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. అదే విధంగా ఆర్యవైశ్య ప్రముఖులు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిని శాలువకప్పి గజమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెండేకంటి నాగరాజు,యువజన సంఘం ప్రెసిడెంట్ కర్నాటి అభిలాష్, బొగ్గరపు శ్రీనివాస్,అడ్డగాళ్ల నందయ్య,అడ్డగాళ్ల సుబ్రహ్మణ్యం,సముద్రాల సందీప్,కాలువ కార్తీక్,పెండేకంటి సనత్‌కృష్ణ,బొగ్గరపు శశిధర్,పాల్వారి రమణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

వార్త ప్రభావం..!
కబ్జా చేసిన స్థలం కాపాడుకున్న మున్సిపల్ అధికారులు

ఆదోని,అక్టోబరు 16,ప్రభాతవార్త : భాస్కర్‌రెడ్డి కాలనీలో భంభంస్వామి మఠం వెనుక గల ఓపెన్ సైటుకు సంబంధించి కొందరు కబ్జాకోరలు పట్టాలు పుచ్చుకుని కబ్జా చేశారని ఆదివారం వార్త పత్రికలో (ఏకంగా ప్రభుత్వ స్థలమే కబ్జా) అనే శీర్షిక ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. అయితే మున్సిపల్ కమీషనర్ వార్త కథనానికి స్పందించి విషయం తెలుసుకుని సోమవారం ఆ ప్రాంతంలో పర్యటించారు. అనంతరం ఆ స్థలంలో మున్సిపాలిటీ బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ స్థలం ఆదోని మున్సిపాలిటీకి చెందిన ప్రభుత్వ స్థలం అని సర్వేనం.387లో ఎటువంటి నిర్మాణాలు చేయరాదని,పట్టాలు ఇవ్వకూడదని అలాచేసిన యడల మున్సిపల్ పరంగా చట్టరీత్య చర్యలు తీసుకోబడునని కమీషనర్ తెలిపారు. తక్షణమే స్పందించిన మున్సిపల్ అధికారుల తీరుకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏసిపి శ్రీనివాసులు,ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల డీలర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- ఆయిల్ కంపెనీలకు డీలర్ రాజగోపాల్‌రెడ్డి డిమాండ్

ఆదోనిలీగల్, అక్టోబర్16, ప్రభాతవార్త ; రాష్ట్రస్థాయిలో ప్రస్తుతం కొనసాగుతున్న పెట్రోల్ బంకుల డీలర్ల సమస్యలను ఆయిల్ కంపెనీలైన ఐఒసీఎల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌లు పరిష్కరించాలని ఆదోని పెట్రోల్ బంకు డీలర్ హెచ్.రాజగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూఆయిల్ సంస్థలు గత కొద్ది నెలలుగా ఎన్నో నూతన పెట్రోల్ బంకుల ఏర్పాటు ప్రకటనలు ఇచ్చారన్నారు. కానీ గత ఆరు సంవత్సరాలుగా పై మూడు కంపెనీలు పెట్రోల్ బంకుల డీలర్‌లకు ఏమాత్రం కమీషన్‌లు పెంచలేకపోవడం దారుణమన్నారు. ఆరు సంవత్సరాల క్రితం పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులను ఆయిల్ కంపెనీలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఉండే ఖర్చులు, కరెంట్ బిల్లు, పనిచేసే వర్కర్ల జీతాలు, రోజువారీ ఖర్చులు అన్నీ పెరిగాయన్నారు. దీనికి తోడుగా పుండుమీద కారం చల్లినట్లుగా కొత్త పెట్రోల్ బంకులు పుట్టగొడుగుల్లా వెలిశాయన్నారు. కాలానుగుణంగా డీలర్ల కమీషన్‌లు పెంచితే గానీ జీవనోపాధి ముందుకు సాగడం కష్టరమన్ననారు. తమ ప్రాంతంలోనే దేశవ్యాప్తంగా అన్నీ పెట్రోల్ బంకుల డీలర్‌లు ఇదే సమస్యలు ఎదుర్కొంటున్నారని వేదన వ్యక్తం చేశారు. ఏదేఏమైనా తమ రాష్ట్రస్థాయి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కేంద్రంతో సంప్రదించి చర్యలు జరిపి డీలర్‌లకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ పెట్రోల్ బంకుల డీలర్లు డిమాండ్ చేస్తున్నారని చెప్పారు.

'మల్లేశ్వరస్వామికి వెండి వస్తువుల విరాళం ..'

బందార్లపల్లె(కొలిమిగుండ్ల), అక్టోబరు 16, ప్రభాతవార్త : మండలంలోని బందార్లపల్లె గ్రామ సమీపంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నేల బిలం మల్లేశ్వరస్వామి ఆలయానికి పలువురు దాతలు రూ.2లక్షలకు పైగా విలువ చేసే వెండి వస్తువులను సోమవారం అందజేశారు. అవుకు మండలం చనుగొండ్ల గ్రామానికి చెందిన బావం నాగేశ్వరరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, వీరభద్రారెడ్డి కుటుంబ సభ్యులు పలు వెండి వస్తువులను విరాళంగా అందజేశారు. పూజకు ఉపయోగించే వెండి ధార పాత్ర శరగోపం, ఇతర పాత్రలను అందజేశారు. మరోవైపు తాడిపత్రి పట్టణానికి చెందిన అంబటి గోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు రూ.1.50లక్షలు విలువ చేసే భ్రమరాంబదేవి అమ్మవారికి వెండి తొడుగును విరాళంగా అందించారు. ఈసందర్భంగా దాతలను ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేకంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు ఘనంగా పల్లకిసేవ

బనగానపల్లెరూరల్,అక్టోబర్16,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామిఅమ్మవార్లను పల్లకి నందు కూర్చుండచేసి నందిమండపం నందు వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పల్లకిసేవను ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి,చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డిలు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.సోమవారం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల ప్రజలు యాగంటిక్షేత్రానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి ఈ పల్లకిసేవలో పాల్గొన్నారు.అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మహేష్ శర్మ,సత్యమయ్యశర్మ,లోకనాథ్, దేవుడు,రాఘవేంద్రశర్మ,ప్రవీణ్ శర్మ అలాగే ఆలయ సిబ్బంది రమేష్ బాబు,ప్రసాద్‌లు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి పాలెగాడు నారాయణస్వామి
:- తెదేపా మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ

ఆదోని రూరల్,అక్టోబరు 16,ప్రభాతవార్త : జగన్‌రెడ్డి పాలెగాడు డిప్యూటీ సిఎం నారాయణస్వామి అని తెదేపా మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. డిప్యూటీ సిఎం నారాయణస్వామి భువనేశ్వరిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను సోమవారం ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భువనేశ్వరమ్మ కాలిగోటికి సరిపోని జగన్‌రెడ్డి పాలెగాళ్లు భువనేశ్వరమ్మ గురించి మాట్లాడితే నాలుక కోస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపిని అధికారంలోకి రావటానికి తల్లిని,చెల్లిని పాదయాత్ర చేయించి పార్టీ నుండి బయటకు తోసిన మీ చరిత్ర అందరికి తెలుసునని అన్నారు. తల్లిని హత్య చేయటానికి కుట్రపన్ని రెండుసార్లు కార్ యాక్సిడెంట్ చేయించిన మీ నేరచరిత్ర అందరికి తెలుసునని, ఆస్తులు దోచుకోవడానికి రాజకీయాలకు అడ్డుగా ఉన్నారని సొంత చిన్నాన్నని హత్య చేయించిన రాక్షసుడు మీ నాయకుడు అని అటువంటి నేర చరిత్ర కలిగిన నాయకుడికి నువ్వు తొత్తువని ఇకనైనా ఇటువంటి వాగుడు మానుకోకపోతే చెప్పుదెబ్బలు ఖాయమని ఆమె ఘాటుగా హెచ్చరించారు.

'జనం'తో మమేకమైన 'మంత్రి బుగ్గన'

(మొదటి పేజీ తరువాయి) ఎంతోమంది రాజకీయ నాయకులను చూసామని ప్రజలకోసం పరిత పించే ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసే నాయకుడుమాత్రం బుగ్గనేయని అన్నారు. ఎందుకు ఈయన ఇంత అభివృద్ధి చేస్తున్నాడంటూ ప్రతి పక్షనా యకులు సైతం అబ్బుర పడుతున్నారని ఒక్క చదువుకున్న వ్యక్తి ప్రజాప్ర తినిధి అయితే ఇంతలా మార్పు వుంటుందా అన్నది తెలిసిపోతుందని ఎల్‌ఐసి ఏజెంట్ సురేంద్ర అన్నారు. కొత్తబస్టాండ్‌లో సమస్యలను నేరుగా కలియతిరుగుతూ మంత్రి అడిగి తెలుసుకున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించి పనులు వేగవంతం కావాలని సూచిం చారు. కార్యక్రమంలో ఈడిగ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ టిఇ చిన్నకేశవ య్యగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కాలేసా, నాగరాజు, విమల, ఇంతి యాజ్, అశోక్, కురుకుందు పద్మావతి, వెంకటేశ్వరమ్మ, సుజాత, ఆర్ట్ రమణ, కటిక వేణు, శరత్, సుమలత, మున్సిపల్ వైస్ చైర్మన్లు కోట్రికె హరికిషన్, జాకీర్‌హుస్సేన్, వైకాపా ఆయా వార్డు నాయకులు మహేంద్ర నాయుడు, కంసలి నాగరాజు, రంగస్వామి, హరీష్‌లు పాల్గొన్నారు.

అమ్మవారిశాలలో మంత్రి పూజలు: పట్టణంలోని అమ్మవారిశాలలో ఆర్య వైశ్య సంఘం ఆహ్వానం మేరకు మంత్రి బుగ్గన ఆదివారం రాత్రి అమ్మవారిని దర్శించుకున్నారు. సంఘం అధ్యక్షులు కోట్రికె హరికిషన్ ఆధ్వర్యంలో మంత్రి బుగ్గనకు అపూర్వ స్వాగతం లభించింది. కార్యక్రమంలో సంఘం నాయకులు రఘు, రజిని, వెంకు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగునికి మూడు చక్రాల సైకిల్ పంపిణీ

నంద్యాల, అక్టోబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లా కలెక్టరు మనజీరజిలా నీసామూన్ దివ్యాంగునికి ప్రభుత్వం తరుపున మూడు చక్రాల సైకిల్‌ను సోమవారము పంపిణీ చేశారు. సోమవారముజిల్లా అర్ఎ అర్యన్ అవరణములో నంద్యాల జిల్లా గోస్పాడు గ్రామానికి చెందిన కె.సుబ్బయ్య అనే దివ్యాంగునికి కలెక్టరు మనజీర జిలానీ సామూన్ మూడు చక్రాల సైకిల్‌ను అందించి అదుకున్నారు.

ఎమ్మెల్యేకు శరన్నవరాత్రుల ఆహ్వానపత్రికను అందజేసిన ఆర్యవైశ్యులు

బనగానపల్లె,అక్టోబర్16,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు అవుకు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు దసరా మహోత్సవాల సందర్భంగా దేవిశరన్నవరాత్రుల ఆహ్వాన పత్రికను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి మరియు వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అమ్మవారు దుష్టసంహరణ చేయడంతో తొమ్మిదిరోజుల పాటు వివిధ అలంకారాలతో అమ్మవారిని పూజించి దసరా బ్రహ్మోత్సవాలు చేయడం అనాదిగా వస్తున్న పండుగ అన్నారు.కాటసాని తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనేకాక భారతదేశంలో దసరా పండుగను అత్యంత వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు.దైవభక్తికి,దుష్టశక్తికి మధ్య జరిగిన నరకసంహారమే దసరా పండుగ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేడం ఆంజనేయులు,తల్లం నాగభూషణం,మల్లెల సునీల్‌కుమార్,తాలేపల్లె నాగేంద్ర,వంకధారి సతీష్,తల్లంసు బ్రహ్మణ్యం,భద్ర పద్మనాభయ్య,మల్లెల ఆంజనేయులు,పట్టణ ప్రముఖ ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెండో విభాగం ప్రారంభోత్సవం

కర్నూలు విద్య,అక్టోబరు 16, ,ప్రభాతవార్త: స్థానిక ప్రకాష్ నగర్‌లోని అంబికా శిశుకేంద్రం రెండో విభాగం ప్రారంభించారు. కాగ స్కిల్ డెవలప్‌మెంట్ యూనిట్ ఇండిపెండెంట్ లైవ్ యూనిట్ మరియు అర్‌సిఐ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సు విభాగంలో నిర్వహిస్తారు. ఈకార్యక్రమానికి నగర మేయర్ రామయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. జిల్లా విద్యాధికారి రెడ్డి సామ్యూల్‌పాల్ అసిస్టెంట్ డైరెక్టరు రైస్ ఫాతిమా ప్రభావంతుల శాఖ ట్రైనింగ్, మరియు ప్లేస్‌మెంట్ అఫీసర్ అశోక్, ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల గౌరవ అతిథులుగా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి అంబికా శిశు కేంద్రంలోని దివ్యాంగులకు నిరంతరం వైద్యసేవలు అందించిన ప్రముఖ యూరో సర్జన్ డా.దబ్లుసీతారాం, చిన్నపిల్లల వైద్యనిపుణులు, డా.సిఏ నాగేష్ గార్లను అంభికా శిశుకేంద్ర సత్కరించారు.

శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఉత్తరప్రదేశ్ మంత్రి

శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్16,ప్రభాతవార్త : శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను సోమవారంనాడు ఉత్తరప్రదేశ్ పరిశ్రమల అబివృద్ది మంత్రి నందగోపాల్ గుప్తా మల్లన్న దర్శనార్థమై శ్రీశైలం ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయ